News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :36 | ఖమ్మం | బుధవారం, మార్చి 26, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# దుద్దిళ్ల Vs వేములు


## అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

- "బెల్టు' తీయాలన్న ప్రశాంత్ రెడ్డి
- ఆదాయం కోసం అడ్డగోలుగా లిక్కర్ ధరలు పెంచుతుండ్రు
- కొత్త మద్యం పాలసీ విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్
- మీరు రేషన్ షాపుల్లోనూ లిక్కర్ అమ్మిండ్రన్న మంత్రి శ్రీధర్ బాబు
- బెల్ట్ షాపులను ఎంకరేజ్ చేయబోమని క్లారిటీ
- పరిపాలన సంస్కరణలతో ఆదాయం పెంచుకుంటామని స్పష్టం



కొత్త మద్యం పాలసీ, బెల్టు షాపుల నిర్వహణపై అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతోందని, కొత్త మద్యం పాలసీని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం.. కొత్త బ్రాండ్లు.. కొత్త బీర్లు, కొత్త బార్లు, కొత్త పబ్‌లు ఇదేనా ప్రభుత్వ పాలసీ అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపులు తీసేయాలని డిమాండ్ చేశారు. ఆదాయ మార్గాన్ని పెంచేందుకు బెల్టు షాపులను పెంచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనికి శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కౌంటర్ఇచ్చారు. బీఆర్ఎస్ హయాంలోనే అడ్డగోలుగా.. ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరిపారని ఫైర్అయ్యారు. ఆఖరికి రేషన్షాపుల్లో కూడా లిక్కర్ సేల్స్‌కు పర్మిషన్ ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌కు ఉందన్నారు. బెల్టుషాపులపై వారు తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని సెటైర్?వేశారు. 'బెల్టు షాపులు తామే తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషకరం. బెల్టు షాపులు మేం పెంచలేదు. అలాంటివి మేం ఎంకరేజ్ చెయ్యబోం.

వివరాలు 2లో..



# ముహూర్తం ఏప్రిల్ 3?

## కేబినెట్‌లో నలుగురు లేదా ఐదుగురికి చాన్స్!

- ఎస్సీ కోటా నుంచి రేసులో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి?
- రెడ్డి సామాజిక వర్గం నుంచి బరిలో ఇద్దరు
- పరిశీలనలో రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి పేర్లు
- బీసీ కోటా నుంచి ఇద్దరికి అవకాశం
- విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్?కు కేబినెట్?లో బెర్త్ ?
- ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరికి చాన్స్
- ఆరో మంత్రి పదవిపై కొనసాగుతున్న కసరత్తు
- ముస్లింలకా..? బంజారాలకు కేటాయిస్తారా ?

వివరాలు 2లో..

హైదరాబాద్/ఢిల్లీ: రాష్ట్ర కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారైనట్టు తెలుస్తోంది. వచ్చే నెల 3వ తేదీన నలుగురు లేదా ఐదుగురు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేస్తారని సమాచారం. ఎవరెవరికి కేబినెట్ లో చోటు కల్పించాలన్న అంశంపై ఏఐసీసీ ఓ నిర్ణయానికి వచ్చినట్టు తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. సామాజిక వర్గాలను బ్యాలెన్స్ చేస్తూ కొత్త మంత్రుల ఎంపికపై ఢిల్లీలో కసరత్తు జరుగుతోందని సమాచారం. బీసీలకు రెండు, ఎస్సీలకు ఒకటి, రెడ్డీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# పర్యాటకం లక్ష్యం..
## 15వేల కోట్ల పెట్టుబడులు..
## 3లక్షలమందికి ఉపాధి



హైదరాబాద్: పర్యాటక శాఖ టూరిజం పాలసీ లక్ష్యాలను ప్రకటించారు మంత్రి జూపల్లి కృష్ణారావు. అసెంబ్లీలో పర్యాటక శాఖ పద్దుపై మాట్లాడిన జూపల్లి.. గత పదేళ్లలో బీఆర్ ఎస్ ప్రభుత్వం టూరిజం సెక్టర్ ను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధికి

వివరాలు 2లో..

# వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్

- గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు
- వంశీ బెయిల్ పిటిషన్ పై నేడు సీఐడీ కోర్టులో వాదనలు
- తీర్పు ఎల్లుండికి వాయిదా వేసిన న్యాయస్థానం



గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడికి సంబంధించిన కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై సీఐడీ కోర్టులో వాదనలు ముగిశాయి.

వివరాలు 2లో..

## అత్తగారింటికి, తన భూములున్న ప్రాంతానికి రేవంత్ రెడ్డి రోడ్డు వేసుకుంటున్నారు



- రైతుబంధు ఇచ్చేందుకు డబ్బులు లేవని చెబుతున్నారని విమర్శ
- హెచ్ఎండీఏలో రూ. 20 వేల కోట్లతో టెండర్లు ఎలా పిలుస్తున్నారని ప్రశ్న
- రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్టేసి మోసం చేశారని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అత్తగారిల్లు, ఆయన భూములు ఉన్న ఆమన్‌గల్‌కు రూ. 5 వేల కోట్లతో రోడ్డు ఎలా వేస్తున్నారో చెప్పాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు

వివరాలు 2లో..

# చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్...
## కొత్తకుంట చెరువులో మట్టి నింపిన బిల్డర్లపై ఆగ్రహం

- కొత్తకుంట చెరువు, తమ్మిడికుంట, సున్నం చెరువులను పరిశీలించిన రంగనాథ్
- కొత్తకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో మట్టి నింపుతున్న వంశీరామ్ బిల్డర్స్‌పై ఆగ్రహం
- మూడ్రోజుల్లో మట్టిని తొలగించాలని ఆదేశం

హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ నగరంలోని పలు చెరువులను పరిశీలించారు. ఖాజాగూడలోని కొత్తకుంట చెరువు ఎఫ్‌టీఎల్‌ను మట్టితో నింపుతున్న వంశీరామ్ బిల్డర్స్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తకుంట ఎఫ్‌టీఎల్‌లో మట్టిని మూడు రోజుల్లో తొలగించాలని బిల్డర్లను హెచ్చరించారు. మట్టిని తొలగిస్తామని వంశీరామ్ బిల్డర్లు కూడా తెలిపారు.
కొత్తకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు జరుగుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని కమిషనర్ పరిశీలించారు. ఇదే విషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి కూడా హైడ్రాకు ఫిర్యాదు చేశారు. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిని తెలుసుకోవడానికి జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయాలని

వివరాలు 2లో..



# టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు




- పొరుగు రాష్ట్రాల్లో కంటే ఏపీలో పెట్రో ధరలు ఎక్కువగా ఉన్నాయన్న షర్మిల
- గతంలో 17 రూపాయలు తగ్గించాలని చంద్రబాబు డిమాండ్ చేశారని వెల్లడి
- ఇప్పుడు అధికారంలో ఉన్నందున మాట నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్

వివరాలు 2లో..

# ట్యాంక్‌బండ్ నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




వివరాలు 2లో..

- నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ
- పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ
- సీఎంకు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ థ్యాంక్స్

# మీ కుటుంబం హవా నడుస్తోంది!

## వివేక్-మల్లారెడ్డి మధ్య ఆసక్తికర చర్చ

- తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో వివేక్, మల్లారెడ్డి మధ్య ఆసక్తికర చర్చ
- 'మంత్రి' అంటూ వివేక్‌ను సంబోధించిన మల్లారెడ్డి
- వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హవా నడుస్తోందన్న మల్లారెడ్డి
- కేసీఆర్, మల్లారెడ్డి కుటుంబాల హవా కూడా నడుస్తోందన్న వివేక్

వివరాలు 2లో..

తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వివేక్, బీఆర్ఎస్ ఎ మ్మెల్యే మల్లారెడ్డి మధ్య ఆసక్తికరమైన సం భాషణ చోటు చేసుకుంది. రాష్ట్రంలో మీ కుటుంబాల హడావుడి నడుస్తోం దంటే, కాదు మీదే నడుస్తోందని ఇరువురు



# జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడుతున్నారు

- జగన్ పై గోరంట్ల విమర్శలు
- మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తామంటున్నారని వెల్లడి
- జగన్ వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకేనని ఎద్దేవా

వివరాలు 2లో..



## ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

- వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటించిన మున్సిపల్ శాఖ
- ప్రజల నుంచి వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటన
- కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని భావిస్తున్న ప్రభుత్వం

వివరాలు 2లో..

# కేబినెట్ విస్తరణకు ముహూర్తం ఖరారు.. నలుగురు లేదా ఐదుగురికి చాన్స్!

- మొదటి పేజి తరువాయి

ముహూర్తం ఏప్రిల్ 3 ? కేబినెట్‌లో నలుగురు లేదా ఐదుగురికి చాన్స్! అదే విధంగా ఆరో మంత్రి పదవిపైనా చర్చ జరుగుతోందని సమాచారం. దానిని బంజారాలకు కేటాయించాలా..? ముస్లింలకా అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది. కానీ ప్రస్తుతం నాలుగు లేదా ఐదు మంత్రి పదవులను మాత్రమే భర్తీ చేస్తారని సమాచారం. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి దాదాపుగా మంత్రి పదవి ఖరారైపోయిందనే ప్రచారం ఉంది. ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రస్తుతం ఎవరూ మంత్రి వర్గంలో లేరు. దీంతో ఆయనకు కేటాయించే అవకాశం ఉంది. రెడ్డి సామాజిక వర్గానికి ఈ సారి రెండు మంత్రి పదవులు దక్కుతాయనే ప్రచారం ఉంది. రేసులో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఉన్నారు. రాజగోపాల్ రెడ్డి చాలా కాలంగా మంత్రి పదవిని ఆశిస్తున్నారు. ముఖ్యంగా తాను హోంశాఖను కోరుకుంటున్నట్టు పదే పదే మీడియా వద్ద ప్రస్తావిస్తూ వస్తున్నారు. ఆయనకు బెర్త్ ఖరారయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అలాగే నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రులుగా ఎవరూ లేరు. బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డికి చాన్స్ వస్తుందనే ప్రచారం ఉంది. గతంలో వైద్యవిద్యాశాఖ మంత్రిగా పనిచేశారు. ఇటీవలే కులగణన పూర్తి చేయడంతో పాటు బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సామాజిక వర్గానిక పెద్దపీట వేస్తూ జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేందుకు ఈ సారి రెండు మంత్రి పదవులను బీసీలకు కేటాయించే అవకాశం ఉందని సమాచారం. బీసీల్లో ఎక్కువ జనాభా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గానికి ఈ సారి పెద్దపీట వేయనుంది. ఆ సామాజికవర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి దాదాపుగా ఖరారై పోయిందనే చర్చ ఉంది. ప్రస్తుతం విప్ గా కొనసాగుతున్న వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఆ పదవి నుంచి తప్పించి మంత్రి పదవిని కేటాయిస్తారని తెలుస్తోంది.

**ఆరో మంత్రి పదవి ఎవరికి ?**

ప్రస్తుతం కేబినెట్ లో ఆరు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. అందులో నాలుగైదు పోస్టులను బీసీ, ఎస్సీ, రెడ్డీలకు కేటా యించేందుకు ఏఐసీసీ కసరత్తు పూర్తి చేసినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే ఆరో మంత్రి పదవిని బంజారాలకు కేటాయిస్తారా..? లేదా ముస్లింలకు ఇస్తారా..? అనేది హాట్ టాపిక్ గా మారింది. కాంగ్రెస్ లో ప్రస్తుతం ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు లేరు. ఇటీవలే పాత్రికేయుడు అమీర్ అలీఖాన్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. ఒక వేళ ముస్లింలకు మంత్రి పదవి ఇవ్వాల్సి వస్తే ఆయనకే అవకాశం ఉంటుంది. అయితే ఎస్టీల్లో ప్రస్తుతం ఆదివాసీ కమ్యూనిటీకి చెందిన సీతక్క పంచాయతీ రాజ్ మంత్రిగా కొనసాగుతున్నారు. బంజారాలకు ఇవ్వాలని భావిస్తే దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కు గాను డోర్నకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ఆరో మంత్రి భర్తీ ఇప్పుడు ఉంటుందా..? లేదా..? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.

## ట్యాంక్‌బండ్ నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

ట్యాంక్‌బండ్ పీపుల్స్ ప్లాజాలో నెలకొల్పిన నీరా కేఫ్ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగిస్తూ జీఓ జారీ చేసింది. ప్రభుత్వం ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన తర్వాత నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేసింది.
దీంతో ఈ నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, టీపీసీసీ కల్లుగీత విభాగం అధ్యక్షుడు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉంటే... సుమారు రూ.12 కోట్ల వ్యయంతో అత్యాధునిక వసతులతో నీరా కేఫ్‌ను కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈత మొద్దులు, తాటిమొద్దులపై కూర్చోడానికి వీలుగా సీట్లను డిజైన్ చేశారు. వాటిపై కూర్చుని ముచ్చట్లు
చెప్పుకుంటూ నీరా తాగడానికి ఇక్కడికి జనాలు వస్తుంటారు. ఇక్కడి ఫుడ్ స్టాల్‌లో తెలంగాణ వంటకాలను సైతం వడ్డిస్తారు. గీతకార్మికుల అస్తిత్వానికి ప్రతీకగా ఈ నీరాకేఫ్ ఉంది. ఇతర పానీయాలతో పోల్చితే నీరా ఆరోగ్యానికి ఎంతో మంచిదనేది వైద్య నిపుణుల మాట.

# పర్యాటకం లక్ష్యం.. 15వేల కోట్ల పెట్టుబడులు.. 3లక్షలమందికి ఉపాధి

- మొదటి పేజి తరువాయి

పాలసీని తీసుకొచ్చిందన్నారు. రాబోయే ఐదేళ్లలో పర్యాటక రంగంలో రూ. 15వేల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. దీంతో మూడు లక్షల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్ర ఆదాయంలో టూరిజం వాటా 10శాతం పెంచుతామన్నారు. తెలంగాణలోని జిల్లాల్లో వివిధ ప్రదేశాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చి దిద్దేందుకు స్పెషల్ టూరిజం ఏరియాస్ (%బూూ%'%ం%) సెక్టార్లుగా గుర్తించామన్నారు. తమ నియోజకవర్గ పరిధిలోని పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, ఇతర ప్రజాప్రతినిధుల నుంచి అభ్యర్థనలు వస్తున్నాయి. బోటింగ్, హరిత హోటల్స్, వాటర్ స్పోర్ట్స్, రోప్ వే, వెల్నెస్ సెంటర్లు, ఎకో టూరిజమ్, థీమ్ పార్కులు, సస్పెన్షన్ బ్రిడ్జి, గ్లో గార్డెన్స్, మ్యూజికల్ ఫౌంటెన్స్ 3%ణ% ప్రొజెక్షన్ మ్యాపింగ్, సౌండ్ అండ్ లైట్ షో మొదలైన వాటి ఏర్పాటుకు అనుమతులు, ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామన్నారు.
పర్యాటక అభివృద్ధి కోసం గత ప్రభుత్వం పదేళ్లలో కేవలం 243కోట్లు కేటాయిస్తే.. మా ప్రభుత్వంలో ఒక్క బడ్జెట్?లోనే రూ.738 కోట్లు కేటాయించామన్నారు.
టూరిజం హోటల్స్ ప్రస్తుతం టూరిజం ఆధ్వర్యంలో మొత్తం 43 హోటల్స్, 32 రెస్టారెంట్లు (వే సైడ్ ఎమినిటీస్) కలవు. వీటిలో 23 హోటల్స్, ఒక రెస్టారెంట్ టూరిజం కార్పొరేషన్ నిర్వహిస్తుండగా, 16 హోటల్స్, 17 రెస్టారెంట్లు ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్వహించేందుకు ఇంతవరకు ఎవరూ ముందుకు రాలేదన్నారు. వీటి నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**కేంద్ర ప్రభుత్వం సహకారంతో..**

స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కాపిటల్ ఇన్వెస్ట్మెంట్ (SASCI) పథకం ద్వారా నల్లమల్ల టూరిజం సర్క్యూట్ అభివృద్ధికి - రూ. 68 కోట్లు
రామప్ప టూరిజం సర్క్యూట్ అభివృద్ధి నిమిత్తం - రూ.73 కోట్లు
ఛాలెంజ్ బేస్డ్ డెస్టినేషన్ డెవలప్మెంట్ ) స్కీమ్ ద్వారా బుద్ధవనం డిజిటల్ ఎక్స్పీరియన్స్ సెంటర్ కు రూ.25 కోట్లు,
నిజాంసాగర్ లో ఎకో టూరిజం అభివృద్ధికి రూ.10 కోట్లు
బల్కంపేట దేవాలయం అభివృద్ధి నిమిత్తం రూ. 4.20 కోట్లు
స్వదేశీ దర్శనం పథకం కింద భువనగిరి కోట అభివృద్ధికి రూ. 56 కోట్లు,
అనంతగిరి ఎకో టూరిజం అభివృద్ధికి రూ.38 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి జూపల్లి అన్నారు.

**భవిష్యత్తు ప్రణాళికలు**

మూసీ నది పరివాహక ప్రాంతాల ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించటమే లక్ష్యంగా మూసీ పునరుజ్జీవనం
పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రతిపాదనలు
బాపు ఘాట్ వద్ద అభివృద్ధికి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రణాళికలు
లండన్ ఐ తరహాలో జాయింట్ అబ్జర్వేషన్ వీల్ ఏర్పాటు
ఫ్యూచర్ సిటీ లో గోల్ఫ్ కోర్స్, జాతీయ , అంతర్జాతీయ సమావేశాల నిర్వహణకు 20 వేల మంది సామర్థ్యంతో ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్ తరహాలో ఏర్పాటు
రియో కార్నివాల్ లాంటి ఫెస్టివల్ తరహాలో హైదరాబాద్ కార్నివాల్ ఏర్పాటు

## వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో తీర్పును ఈ నెల 27వ తేదీకి రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం తెలిపింది. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడికి సంబంధించిన కేసులో వంశీ బెయిల్ కోసం సీఐడీ కోర్టును ఆశ్రయించారు. అయితే, వంశీకి బెయిల్ ఇవ్వొద్దని, ఒకవేళ బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని సీఐడీ తరపు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు, సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపు కేసులో వల్లభనేని వంశీ రిమాండ్ ముగియడంతో ఆయనను జైలు అధికారులు ఇవాళ కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఏప్రిల్ 8 వరకు రిమాండ్ పొడిగించింది.

## చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్... కొత్తకుంట చెరువులో మట్టి నింపిన బిల్డర్లపై ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

అన్నారు.ఆ తర్వాత మాదాపూర్‌లోని తమ్మిడికుంట, బోరబండ సమీపంలోని సున్నం చెరువును సందర్శించారు. ఈ రెండు చెరువుల్లో పూడికతీత పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. చెరువుల చుట్టూ తిరిగి, సుందరీకరణ, పచ్చదనం పెంచేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించారు.హైడ్రా ఈ ఏడాది చేపట్టిన ఆరు చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధి, సుందరీకరణ పనులు వచ్చే వర్షాకాలానికి పూర్తి కావాలని, పనుల్లో ఎక్కడా జాప్యం, అలసత్వం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

# మెట్రో ఆర్ట్ ఫెస్ట్...



:హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు అదిరిపోయే అవకాశాన్ని కల్పిస్తోంది యాజమాన్యం. ఐజీఏ గలేరియాతోకలిసి హైదరాబాద్ మెట్రో ఆర్ట్ ఫెస్ట్ 2025ని ఆవిష్కరించినట్లు ఎల్ అండ్ టీ మెట్రో రైల్ ప్రకటించింది. ఎర్రమంజిల్‌లోని ప్రీమియా మాల్‌లో మార్చి 27వ తేదీ నుంచి 29 వరకు ఈ ఆర్ట్ ఫెస్ట్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ మూడు రోజుల కార్యక్రమంలో భారత దేశం నలుమూలల నుంచి వచ్చిన 10 మంది ప్రముఖ కళాకారుల ప్రదర్శనలు ఉండనున్నాయని తెలిపింది. సందర్శకులు రియల్‌టైమ్‌లో సృజనాత్మక ప్రక్రియలను వీక్షించేలా ఐజీఏ గలేరియా లైవ్ పెయింటింగ్ సెషన్లకు ఆతిథ్యమివ్వనుండటం ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణ. అందులోనూ ఈ మూడు రోజుల ఆర్ట్ ఫెస్ట్‌కు ఎంట్రీ కూడా పూర్తి ఉచితమని స్పష్టం చేశారు."కళలకు సంబంధించి హైదరాబాద్‌కి ఘన చరిత్ర ఉంది. ప్రయాణికులు, సందర్శకులకు ప్రేరణనిచ్చేలా, కళలను రోజువారీ జీవితంలో భాగం చేసేందుకు హైదరాబాద్ మెట్రో ఈ ఆర్ట్ ఫెస్ట్‌ని నిర్వహిస్తోంది." అని హెచ్ఎంఆర్ఎల్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు."హైదరాబాద్ మెట్రో రైల్ ఒక రవాణా మాధ్యమం మాత్రమే కాదు. ఇది నగర పురోగతి, ఆవిష్కరణలకు చిహ్నం. హైదరాబాద్ మెట్రో ఆర్ట్ ఫెస్ట్ లాంటి కార్యక్రమాల ద్వారా కళలను గ్యాలరీల నుంచి బయటికి, అందరికీ అందుబాటులోకి తేవడం, నగరంలో సృజనాత్మకతను పెంపొందింపచేయడమే మా లక్ష్యం." అని ఒడుఓఖీఊఒ ఎండీ ఱ సీఈవో శ్రీ కేవీబీ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓబ. శ్వేతా చంద్ర (హైదరాబాద్), ఓతీ. మనీష్ చావ్డా (అహ్మదాబాద్), ఓతీ. రాము దాస్ (శాంతినికేతన్), ఓతీ. బాసుకి దాస్‌గుప్తా (బెంగళూరు), ఓబ మోనికా ఘూలే (బద్లాపూర్), ఓతీ. దినకర్ జాదవ్ (పుణె), ఓతీ. నర్సింలు కంది (హైదరాబాద్), ఓబ. బందనా కుమారి (భోపాల్), ఓతీ. వసంతుల రామకృష్ణ (హైదరాబాద్), ఓతీ. భాస్కర రావు బొచ్చ (హైదరాబాద్) తమ కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించనున్నారు.ఐజీఏ
గలేరియా అనేది ఒక ప్రసిద్ధ ఆర్ట్ కన్సల్టింగ్ సంస్థ. ఇది ప్రముఖ కళాకారులు, వర్ధమాన కళాకారుల పెయింటింగ్స్, శిల్పాలు, గ్రాఫిక్స్, మృణ్మయ కళలకు సంబంధించి ఎగ్జిబిషన్లు, కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమం మరింత మంది ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో నగరం మధ్యలో, ఎర్రమంజిల్ మెట్రోస్టేషన్‌కు నేరుగా అనుసంధానమైన ప్రీమియా మాల్ ఎంచుకున్నారు.
కార్యక్రమ వివరాలు: హైదరాబాద్ మెట్రో ఆర్ట్ ఫెస్ట్ 2025
తేదీలు: 2025 మార్చి 27, 28 మరియు 29
వేదిక: లెవెల్ 2, ప్రీమియా మాల్, ఎర్రమంజిల్, హైదరాబాద్
సమయం: మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు
ఎంట్రీ: ఉచితం

## టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు

తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉన్నాయని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్ మీద పన్నులు తగ్గింపుపై
టీడీపీ, వైసీపీ పార్టీలవి నీచ రాజకీయాలు అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఒక మాట... అధికారపక్షంలో మరో మాట... గత 10 ఏళ్లుగా ఈ రెండు పార్టీల ప్రభుత్వాలు చేసింది దారి దోపిడీ తప్ప మరొకటి కాదని మండిపడ్డారు. వ్యాట్ పేరుతో ఏ రాష్ట్రంలో లేనంతగా ప్రజలపై పన్ను పోటు విధించారని ఆరోపించారు. దేశంలోనే అత్యధిక పన్నులు వేసిన రాష్ట్రంగా ముందువరసలో పెట్టి... రాష్ట్ర ప్రజానీకాన్ని లూటీ చేశారని షర్మిల మండిపడ్డారు. "ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో లీటరు పెట్రోల్ ధర రూ. 109.60, డీజిల్ ధర రూ. 97.47గా ఉంది. పొరుగు రాష్ట్రాలైన తమిళనాడులో పెట్రోల్ రూ. 100.86, డీజిల్ రూ. 92.39బీ కర్ణాటకలో పెట్రోల్ రూ. 102.90, డీజిల్ రూ. 88.99బీ తెలంగాణలో పెట్రోల్ రూ. 107.46, డీజిల్ రూ. 95.70గా ఉన్నాయి. ఈ లెక్కల ప్రకారం, ఏపీలో పెట్రోల్, డీజిల్ ధరలు ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతోంది" అని షర్మిల వివరించారు. చంద్రబాబు విపక్ష నేతగా ఉన్నప్పుడు లీటరుకు రూ. 17 తగ్గించాలని డిమాండ్ చేశారని, ఇప్పుడు ఆ హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. గతంలో జగన్ కూడా పెట్రోల్, డీజిల్ ధరలపై విమర్శలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని పెంచారని గుర్తు చేసింది. రెండు పార్టీలు కలిసి ప్రజల నుంచి రూ. 50 వేల కోట్లు వసూలు చేశాయని ఆరోపించారు. "కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ఇంధనం ధరలు తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇప్పుడు మీరు అధికారంలో ఉన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం ఎప్పటి నుంచి ధరలు తగ్గిస్తారో సమాధానం చెప్పాలి. 17 రూపాయలు ధర తగ్గించి ఇచ్చిన హామీ వెంటనే నిలబెట్టుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు.

## ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్

ఆస్తి పన్ను బకాయి ఉన్న వారికి ఏపీలోని కూటమి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. పన్ను బకాయిదారులకు రాయితీ ప్రకటిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెలాఖరులోగా పన్ను చెల్లించేవారికి వడ్డీ బకాయిల్లో 50 శాతం రాయితీ ప్రకటిస్తూ జీవో విడుదల చేసింది. ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో వినతులు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. ఈ నిర్ణయంతో కోట్లాది రూపాయల బకాయిలు వసూలు అవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో పన్ను బకాయి పడ్డవారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్ అపర గోబెల్స్ లా మాట్లాడుతున్నారు

మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. జగన్ అపర గోబెల్స్‌లా మాట్లాడుతున్నారని, మరో మూడేళ్లలో అధికారంలోకి వస్తానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే, ఆయన వచ్చేది రాజమండ్రి సెంట్రల్ జైలుకేనని జోస్యం చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన లిక్కర్, మైనింగ్ కుంభకోణాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. జగన్ మళ్లీ జైలు జీవితం గడపవలసి వస్తుందని స్పష్టం చేశారు. జగన్ పాలనలో పంటలకు బీమా చెల్లించకపోవడంతో రైతులు వేల కోట్ల రూపాయలు నష్టపోయారని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం గ్రామాల్లో కనీసం రోడ్లు కూడా వేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రజలను ఆదుకుంటున్నామని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మే నెలలో తల్లికి వందనం, జూన్‌లో అన్నదాత సుఖీభవ పథకాలను అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. రానున్న పుష్కరాలకు రాజమండ్రి, దాని పరిసర ప్రాంతాలు అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఇక, రాజమండ్రిలో 12 ఎకరాల్లో క్రికెట్ స్టేడియం నిర్మాణం జరగనుందని, ఈ విషయమై ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని చిన్నితో చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. గతంలో వైసీపీ కార్యాలయానికి అధికారులు వెంటనే స్థలం కేటాయించారని, టీడీపీ కార్యాలయానికి స్థలం అడుగుతున్నా ఇవ్వడం లేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజనపైనా గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పందించారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ అంశంపై కేంద్రంతో అంతర్గతంగా చర్చిస్తున్నారని తెలిపారు. ఎన్డీఏలో భాగస్వామిగా ఉన్నందున ఈ విషయాన్ని బహిరంగంగా వెల్లడించకూడదని ఆయన పేర్కొన్నారు. జనాభా విషయంలో దక్షిణాది రాష్ట్రాలు ఎంతో బాధ్యతగా వ్యవహరించాయని, ఇప్పుడు జనాభా ప్రాతిపదికన సీట్లు తగ్గించడం సముచితం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

## మీ కుటుంబం హవా నడుస్తోంది!

- మొదటి పేజి తరువాయి

పరస్పరం వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీల్లో వీరిద్దరు ఎదురుపడ్డారు. అక్కడ మల్లారెడ్డి, వివేక్‌ను 'మంత్రి' అంటూ సంబోధించారు. అందుకు వివేక్ ధన్యవాదాలు తెలిపారు. "వివేక్ మొత్తానికి సాధించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కంటే ముందే ఢిల్లీకి వెళ్లి వచ్చారు" అని మల్లారెడ్డి అన్నారు.
దానికి వివేక్ బదులిస్తూ తాను వేరే పని మీద వెళ్లి వచ్చానని చెప్పారు.అయినా తెలంగాణలో వివేక్, కోమటిరెడ్డి కుటుంబాల హవా మాత్రమే నడుస్తోందని మల్లారెడ్డి నవ్వుతూ వ్యాఖ్యానించారు.దానికి వివేక్ స్పందిస్తూ, కేసీఆర్, మల్లారెడ్డి కుటుంబాల హవా కూడా నడుస్తోంది కదా అని సమాధానం ఇచ్చారు.ఇప్పుడు తమ హవా నడవడం లేదని మల్లారెడ్డి బదులిచ్చారు.పెండింగ్ పనులు పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రికి విజ్ఞప్తి14 ఏళ్లుగా పెండింగులో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన ఉపముఖ్యమంత్రి వెంటనే పనులు ప్రారంభించేందుకు రూ. 50 లక్షల నిధులను మంజూరు చేశారు.

## దుద్దిళ్ల Vs వేముల

## అసెంబ్లీలో లిక్కర్ లొల్లి

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వంలో లీకేజెస్ ఉండొద్దు అనే ఆదాయం పెంచుతామన్నం. బీఆర్ఎస్ హయాంలో అడ్డగోలుగా ఇష్టారాజ్యాంగ చౌక షాపుల్లో మద్యం అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్ శాఖలో లీకేజెస్ లేకుండా సర్కార్ చేపడుతుంది. అడ్మినిస్ట్రేషన్ లో రీఫామ్ తెస్తాం. దీని వల్ల రెవెన్యూ పెంచుకుంటాం' అని శ్రీధర్?బాబు తెలిపారు.

## అత్తగారింటికి, తన భూములున్న ప్రాంతానికి రేవంత్ రెడ్డి రోడ్డు వేసుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. రైతుబంధు ఇచ్చేందుకు డబ్బులు లేవని పదేపదే చెబుతున్నారని, కానీ హెచ్ఎండీఏలో రూ. 20 వేల కోట్లతో టెండర్లు ఎలా పిలుస్తున్నారని ఆయన నిలదీశారు. రుణమాఫీపై దేవుళ్ల మీద ఒట్టేసి ముఖ్యమంత్రి మోసం చేశారని ఆయన విమర్శించారు. అసెంబ్లీలో రుణమాఫీపై ప్రశ్నిస్తే ప్రతిదాడులు, సస్పెన్షన్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బయట ప్రశ్నిస్తే పోలీసు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రుణమాఫీ సహా వివిధ హామీలపై కాంగ్రెస్ నేతలను రైతులు ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు. వడగండ్ల వాన వల్ల రైతులందరూ నష్టపోయారని, వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 30 వేలు నష్టపరిహారం చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. శాసనసభను వేదిక చేసుకొని రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భద్రాచలం గోదావరి నది దగ్గర మృత దేహం లభ్యం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,**భద్రాచలం గోదావరి నది దగ్గర మృత దేహం లభ్యమయ్యింది. ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి పేరు సాయి వయస్సు సుమారు 45 సంవత్సరాలు అని తెలిసింది.
స్థానిక రూపా స్కూల్ పరిసర ప్రాంతంలోని ఒక ఇంట్లో అద్దెకు ఉంటున్నట్టు తెలిసింది. సోమవారం సాయంత్రం అతను స్థానిక బ్రిడ్జి నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డట్టు తెలియవచ్చింది. ఈ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డ కారణం ఇంకా తెలియరాలేదు. ఈ విషయం తెలియగానే స్థానిక పోలీసులు స్విమ్మర్ కరకు ప్రసాద్ సహకారంతో మృతదేహాన్ని మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.
తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా తడికల శివకుమార్ నియామకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 25,** బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడుగా తడికల శివకుమార్ ను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్ నియమించారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్షా సమావేశానికి ముఖ్య అథిదిగా హాజరైన ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. కొత్తగూడెం పట్టణంలోని లేపాక్షి హెూటల్ మీటింగ్ హాల్ లో సోమవారం నాడు జరిగిన కార్యక్రమం ద్వారా ఈ నియామకం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎస్సిఎస్టిబిసి మత మైనారిటీల రాజ్యాంగ హక్కులు ప్రమాదంలో ఉన్నాయని, వారి హక్కులకు బిఎస్పీ రాజ్యాంగ రక్షణ, అమలు పోరాటం బాసటగా ఉంటుంది అని తెలియజేశారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ కొరకు బిఎస్పీ తో కలసి రావాలని పిలుపునిచ్చారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడు గా నియమించ బడిన తడికల శివకుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ , పార్టీ కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకుని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా నూతనంగా జిల్లా అద్యక్షుడిగా నియమించ బడిన తడికల శివకుమార్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అద్యక్షులు మందా ప్రభాకర్ కి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తిమేరకు కృషి చేస్తానని అన్నారూ. ఈ కార్యక్రమం లో జిల్లా పరిధిలో ని బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## రికార్డు స్థాయిలో అత్యధిక బొగ్గు రవాణాను సాధించిన కొత్తగూడెం ఏరియా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,**కొత్తగూడెం ఏరియాలో ఒక్క రోజుకు గాను 68,056 టన్నుల బొగ్గు రవాణా చేసి ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేయడం జరిగింది. ఇందులో రైలు మార్గం ద్వారా 14 రేకుల బొగ్గు రవాణాను చేయడం జరిగింది. 10 రేకులు జే. వి. ఆర్..సి హెచ్.పి నుండి రవాణా చేయగా, మిగిలిన 04 రేకులు ఆర్.సి హెచ్.పి నుండి రవాణా చేశారు.
ఈ ఆర్థిక సంవత్సరం ఉత్పత్తిలో భాగంగా జేవి ఆర్ఓ సి-2 నుండి గత సంవత్సరం సాధించిన 110.68 లక్షల టన్నులను తేదీ.24.03.2025న అధిగమించి 110.95 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేశారు.
ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి మొత్తంలోనే కొత్తగూడెం ఏరియా గత సంవత్సరం సాధించిన 138 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి మరియు 152.85 లక్షల టన్నుల రవాణాను అధిగమించామని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రికార్డు ను నెలకొల్పటం లో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరి కీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇదే విధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధి లో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటాని కి కృషిచేయాలని తెలియజేశారు.

# ఆశా వర్కర్స్ అక్రమ అరెస్టులు పోలీస్ లాఠీచార్జి ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం.

● సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,**దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్ లో సిఐటియు ఆధ్వర్యంలో నిన్న హైదరాబాదులో ఇంద్ర పార్క్ దగ్గర ఆశా వర్కర్స్ పై అక్రమ అరెస్టులు పోలీస్ లాఠీచార్జి ఖండిస్తూ దుమ్ముగూడెం పార్టీ మండల కమిటీ ఆశా వర్కర్లకు పూర్తి మద్దతు సంఘీభావం తెలుపుతూ పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాల పాటు ఆనాటి ముఖ్యమంత్రి అనేక హామీ లు నెరవేరడం లేదని రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఎన్నికలకు ముందు నేను అధికారంలో వస్తే ఫిక్సిడ్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని నిన్న ఇంద్ర పార్క్ దగ్గర శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లపై అతి దారుణంగా లాఠీచార్జ చేయడం సరికాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తగలబెట్టటం జరిగింది ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా ఖండించారు, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తుందని టిఆర్ఎస్ కంటే మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తుందని ఆశాలకు వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ తన ఎన్నికలు మేనిఫెస్టో లో పొందుపరిచిందని అన్నారు ఆశల ఓట్లతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వాళ్ళకు మాత్రం నేటికీ 18 వేల రూపాయలు ఇవ్వకపోవడం సరికాదని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు, అదేవిధంగా ఆశాలు ప్రమాదం జరిగి మరణిస్తే వారికి 50 లక్షల రూపాయలు చెల్లించాలని, పారితోషకం లేని పనులు ఆశాల గుర్తించని రాష్ట్ర ప్రభుత్వం అని అన్నారు, సబ్ సెంటర్స్ క్లిన్ చేయడం ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సబ్ సెంటర్ డ్యూటీలు బీపీ షుగర్ టెస్ట్ లు చేయించడం. ఎన్సిడి బుక్స్ రాయడం .ఫ్రైడే .ఫ్రైడే శుక్రవారం సభలు .ఆరోగ్యం మహిళ. స్పూటమ్ డబ్బాలు మొయడం కంటి వెలుగు. సమగ్ర సర్వే ప్రజా పాలన సర్వేలు అనేక సమావేశాలకు టిఏడిఏ లు ఇవ్వకపోవడం సరికాదని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు, ఆశా వర్కర్ గా పనిచేస్తున్న ఏఎన్ఎంలుగా ట్రైనింగ్ పొందిన వారిని ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని విషయాలు ఆశల హక్కులను కాపాడాలని ఆశ వర్కర్లు అందరూ ఐక్య పోరాటాల కు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాని కి మద్దతు తెలుపుతూ పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, సిఐటియు మండల కన్వీనర్ కొర్స చిలకమ్మ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొమరం చంటి, పాల్గొన్న ఆశా వర్కర్లు పి శిరోమణి ,రమణ, ఉమ, సునీత, మీనాక్షి ,జానకి, కృష్ణవేణి, తులసి, రమాదేవి, విజయలక్ష్మి , జ్యోతి,లక్ష్మి, చెల్లమ్మ , మునేమ్మ ఇంకా తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేటు బస్సు ఢీ కోటగా మహిళా మృతి



**మార్చ్ 25, ( సీ కే న్యూస్) చేగుంట :**మాసాయిపేట్ (మం) స్టేషన్ మాసాయిపేట్ గ్రామ సమీపంలో 44వ జాతీయ రహదారి పై ఆరెంజ్ ట్రావెల్ బస్సు ఢీకొని ఓ మహిళ మృతి, మృతురాలు కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం కొట్టాల గ్రామానికి చెందిన సాయవ్వ(45) గా గుర్తింపు
రైలు దిగి 44వ జాతీయ రహదారిపై ఉదయం ఏడు గంటలకు నడుచుకుంటూ వెళ్తున్నతుండగా కామారెడ్డి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న ఆరెంజ్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు మహిళను ఢీకొట్టడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందారు, విషయం తెలుసుకున్న రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, ప్రైవేట్ ట్రావెల్ బస్సు ను తూప్రాన్ పోలీస్ తరితలించారు, చేగుంట పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,

## న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 25.** న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ.
చంపాపేటలో జరిగిన న్యాయవాది ఇజ్రాయిల్ హత్యను తీవ్రంగా ఖండిస్తు, న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐ లు) రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి. డిమాండ్ చేశారు భువనగిరిలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ న్యాయవాది కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.
హత్యలకు పాల్పడుతున్న హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.
ఈ మధ్యకాలంలో అనేక మంది న్యాయవాదులు హత్యలకు గురవుతుండడం శోచనీయమని, ఈ విషయంలో ప్రభుత్వాలు సరైన చొరవ చూపకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. న్యాయవాదులందరూ ఐక్యంగా నిలబడి న్యాయవాదుల రక్షణ చట్టం కొరకు పోరాడాలని పిలుపునిచ్చారు. సమస్యలను న్యాయపరంగా ఎదుర్కోవాలని హత్యలు చేయడం పరిష్కారం కాదని పేర్కొన్నారు.
న్యాయవాదుల రక్షణ చట్టం కోసం జరిగే పోరాటంలో. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐ లు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తుందని తెలిపారు. ఈరోజు జిల్లా వ్యాప్తంగా భువనగిరి, రామన్నపేట, చౌటుప్పల్, ఆలేరు, గుట్ట, బార్ అసోసియేషన్ తమ విధులను బహిష్కరించి నిరసన లు తెలియజేయడం జరిగిందని వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు
ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఐ లు జిల్లా సహాయ కార్యదర్శి, బొల్లేపల్లి కుమార్, సీసా శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది జగన్మోహన్ రెడ్డి బొడ్డు కిషన్, సిద్ధి రాములు, విద్యాసాగర్ ఎండి నేహాల్, ముద్దసాని చంద్రశేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు,

## కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 25,** టేకులపల్లి మండలం లో జరుగుతున్న పలు ఉపాధి హామీ కూలి పనులను స్వయంగా వెళ్లి పరిశీలించిన కలెక్టర్.. కూలీలతో కలిసి పలుగు పార పట్టి కాసేపు మట్టి తవ్వి పోశారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ టేకులపల్లి మండలం బోడు గ్రామ పంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. మరియు పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు మరియు ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని, మరియు ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు.
రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పా%శీ%డు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, మరియు ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలియజేశారు.
మరియు ముగ్గురు రైతులు యాదగిరి, రవి మరియు శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడినారు. మరియు సంతృప్తి వ్యక్తం చేసినారు.
అనంతరం ఎర్రాయి గూడెం గ్రామ పంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి మరియు బీమ్లు షెడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించినారు.రైతులకు, అధికారులకు పలు సూచనలు చేసినారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ మరియు ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య టిఏ ఈశ్వరి ఎఫ్ఏ లు కార్యదర్శిలు మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సింజెంట గ్లోబుల్ టీం పర్యటన పొలంపల్లిలో స్వాగతం పలికిన సింజెంట్ యాజమన్యం



**మార్చ్ 25 ( సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల్, పొలంపల్లి గ్రామంలో సింజంట కంపెనీ సస్టైనబులిటీ గ్లోబల్ టీం పర్యటించి, సింజంట రైతుల మరియు లేబర్ భద్రత కోసం పరిశీలించడానికి అమెరికా నుండి ఇండియాకు విచ్చేసినారు, సింజంట పరిశ్రమ గురించి సింజంట యజమాన్యనీ కంపెనీ చేస్తునటువంటి భద్రత గురించి వివరాలు సేకరించారు పిపిఈఎస్ గురించి అవగాహన కల్పించి రైతులతో మాట్లాడి రైతు అభిప్రాయాలు తెలుసుకున్నారు, అలాగే, లేబర్ తో కూడా మాట్లాడి సింజెంట కంపెనీవారు మీ భద్రత కోసం కంపెనీవారు లేబర్ కోసం ఇస్తున్న సేఫ్టీ కోసం వారిని వివరాలు సేకరించారు, లేబర్ మాట్లాడుతూ సింజంట కంపెనీ మాకు వర్క్ కు రాగానే ముద్దుగా సేఫ్టీ గురించి వివరించి మాకు లేటెస్ట్ షూస్ టోపీ షర్ట్ గ్లౌజ్ ఇవ్వడం జరుగుతుంది అన్ని వారు తెలిపారు సింజంట గ్లోబుల్ మేనేజర్, మీ పొలంపల్లి సింజంట రైతులను, వివరణ, కోరారు మీకు మా నుండి ఎలాంటి సహాయం కావాలన్న, మా కంపెనీ యాజమాన్యానికి తెలపగలరు అని వారు అడగగా పోలంపల్లి సింజంట రైతులు మా ఊరికి బస్టాండ్ శిథిలమై ఉన్నది, దానిని పునర్నిర్మించాలని రైతులు మరియు.వారి తరపున సింజంట ఆర్గనైజర్ చౌడం శ్రీనివాస్, వారిని, కోరారు, బస్టాండ్ పునర్నిస్తే పొలంపల్లి ప్రజలు సింజెంట కంపెనీ పేరు ఎప్పటికీ గుర్తుండేలా ఉంటుందని దానికి కూడా సింజంట బస్టాండ్ అని పిలుస్తుంటారు, సింజెంట కంపెనీనీ మా ఊరి ప్రజలు ఎప్పటికీ మర్చిపోరు, బస్టాండ్ నిర్మాణం చేపట్టాలని వారి అడుగగా, దానికి గ్లోబల్ హెడ్ సానుకూలంగా స్పందించారు, ఈ కార్యక్రమంలో, సింజంట మేనేజర్, యాజమాన్యం, సింజంట ఆర్ పియం, టిపియం, ఆర్గనైజర్, సూపర్వైజర్స్, ఫీల్డ్ అసిస్టెంట్, సింజంట రైతులు, లేబర్, తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్





సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)మార్చి 25,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టేకులపల్లి మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. బోడు గ్రామపంచాయతీలో జరుగుచున్న రైతు సమ్మయ్య పొలంలో ఫారం పాండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబం 100 రోజుల పని పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని సూచించారు. ఎక్కువ గంటలు పని చేయాలని, ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలిపారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పా%శీ%డు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించు కోవాలని, ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలిపారు. ముగ్గురు రైతులు యాదగిరి, రవి, శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎర్రాయిగూడెం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి, బీమ్ల షేడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించారు. రైతులకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ, ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్, ఈసీ తిరుపతయ్య, టిఏ ఈశ్వరి, ఎఫ్ఏలు, కార్యదర్శులు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ (ఈ,ఎం) డి సత్యనారాయణ రావు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,
సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఈ,ఎం)డి సత్యనారాయణ రావు తమ అధికారిక పర్యటన లో భాగంగా ముందుగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తో సంబంధిత అధికారులతో కలిసి మంగళవారంకేపియూజి గని వద్ద గల బంకర్ ను మరియు నిర్మాణ దశలో ఉన్న మ్యాన్ రైడింగ్ సిస్టమ్ పనులను పరిశీలించి మ్యాన్ రైడింగ్ సిస్టమ్ పనులు ముందస్తు జాగ్రత్తలతో పటిష్టంగా సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు చేబట్టాలని సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టవలసినదిగా సూచించారు.
అనంతరం పికేఓసీ - 2 ఉపరితల గనుల వ్యూ పాయింట్ ద్వారా సందర్శించి బొగ్గు మరియు ఓబి వెలికితీత ప్రక్రియను పరిశీలించారు. భారీ యంత్రాల పని గంటలను పూర్తి స్థాయిలో వినియోగించి డిపార్ట్ మెంటల్ ద్వారా వార్షిక ఉత్పత్తి లక్ష్యం మేరకు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలి. అలాగే ఓబి వెలికితీత లక్ష్యాన్ని కూడా 100 శాతం సాధించాలని సూచనలు చేశారు. 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే యంత్రాలను ముందస్తు మరమ్మత్తు చెయ్యడం ద్వారా యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించు కోవాలి అని సూచన చేశారు.ఈ కార్యక్రమంలో పిఓ పికేఓసి టి లక్ష్మీపతి గౌడ్, ఏజెంట్ కొండాపురం పి వీరభద్ర రావు, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, ఓసీ-2 మేనేజర్ (ఆపరేషన్స్) సురేశ్, కొండాపురం మేనేజర్ నరసింహ రావు, సర్వే అధికారి చిట్టా శ్రీనివాస్, కేపియూజి సర్వేయర్ రాజేశ్వర రావు , ఏఈ శ్రీ ప్రశాంత్, సీనియర్ సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల దాహాన్ని తీర్చేందుకు ధర్మోజి గూడెం గ్రామంలో బోరు వేయించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)మార్చి 25:చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలో వేసవికాలంలో ప్రజలు నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి కొరత విషయం గుర్తించిన ధర్మోజి గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తన నిధులతో ధర్మాజీగూడెం గ్రామంలో బోరు వేయించారు. సార్ అనుమతించాడు దేవుడు వరమిచ్చాడు అన్నట్టుగా ధర్మాజీగూడెం గ్రామంలో బోరు వేయించగానే బోరు నుంచి సమృద్ధిగా వాటర్ రావడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలందరూ హర్ష వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, గ్రామ శాఖ అధ్యక్షులు వల్లబోతు నారాయణ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామ కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ కొయ్యడ సైదులు గౌడ్, మాజీ ఉప సర్పంచ్లు కొంతం బుచ్చిరెడ్డి, కొంతం రామకృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఐతరాజు లింగస్వామి, ఊదరి లింగయ్య, ఊదరి భీమయ్య, సామిడి లింగారెడ్డి, చెన్నోజు విజయాచారి, ఎంగలి భీమ్ రెడ్డి,వల్లబోతు లింగయ్య, ఐత రాజు బాలయ్య, పిసాటి బాల్ రెడ్డి, దాసరి లింగయ్య, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గేస్ట్ లెక్చరర్ల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన శాసనసభ్యులు బొజ్జు పటేల్ కు అభినందనలు.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో పని చెస్తున్నా అతిథి అధ్యాపకులు ఖానాపూర్ నియోజికవర్గ ఎమ్మెల్యే వెడ్మా. బొజ్జుపటేల్ కి ధన్యవాదాలు తెలియజేసారు. మంగళవారం కళాశాల ఆవరణలో గెస్ట్ లెక్చరర్ల బృందం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం లో వివిధ డిగ్రీ కళాశాల లో పని చెస్తున్నా అతిథి అధ్యాపకుల సమస్యలు తెలంగాణ అసెంబ్లీ లో వెడ్మా బొజ్జుపటేల్ మట్లాడుతు డిగ్రీ కళాశాల లో పని చెస్తున్నా అతిథి అధ్యాపకులకు 12 నెలలు జీతం మరియు ఆటో రెవెన్యువల్ అంధించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనీ మట్లాడట%శీ% పట్ల పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ .అతిథి అధ్యాపకులు అధ్యక్షులు డాక్టర్ వేము ఏసురత్నం ఇతర 16 మంది అధ్యాపకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా.బొజ్జుపటేల్ కి ధన్యవాదాలు తెలియజేసారు...
గేస్ట్ లెక్చరర్లు మట్లాడుతు తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వం అతిథి అధ్యాపకులు సమస్యలు పరిష్కారం చెస్తము అని వారు ఎన్నికల మానిఫెస్టో లో పొందుపరిచారని గుర్తు చేస్తు రాష్ట్రం ప్రభుత్వం అతిథి అధ్యాపకుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు అన్నారు...
ఈ కార్యక్రమం లో కళాశాల అతిథి అధ్యాపకుని, అధ్యాపకులు పాల్గొన్నారు

# ఆశ, గ్రామ దీపికల అక్రమ అరెస్టులు హేయమైన చర్య.....!

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం బి నర్సారెడ్డి.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,సోమ మంగళవారం లలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ప్రజా స్వామ్య పద్ధతిలో ధర్నా చేస్తున్న ఆశ గ్రామ దీపికల ను అక్రమంగా అరెస్టు చేయటం అత్యంత హేయమైన చర్య అని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఎంబీ నర్సారెడ్డి విమర్శించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో తమ న్యాయమైన కోర్కెల కోసం ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 18000 ఇవ్వాలని వివోఏ లకు కూడా కనీసం 18000 వేతనం ఇవ్వాలని చలో హైదరాబాద్ కార్యక్రమం లో పాల్గొని సంబంధిత అధికారుల వద్ద ధర్నా చేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు గ్రామ దీపికలను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 36 రోజులు సమ్మె చేసిన సందర్భంలో నేడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు దీక్షా శిబిరాల వద్దకు వచ్చి అనేక ఊకా దంపుడు ఉపన్యాసాలు చెప్పి మేము అధికారంలోకి వస్తే ఆశా కార్యకర్తలకు 18000 వేతనం ఇస్తామని అలాగే వివో ఏళ్లకు కూడా 18000 ఇస్తామని చెప్పి హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన అనంతరం ఇచ్చిన హామీలు ఏమైనావని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులకు పూనుకుందని విమర్శించారు. వాడదాటే దాకా వాడ మల్లన్న వాడ దాటిన తర్వాత బోడ మల్లన్న అన్న సందముగా ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ఉన్నదని అన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని సిఐటియు పట్టణ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని స్పష్ట చేశారు. మహిళలని కూడా చూడకుండా ఎర్రటి ఎండలో వాళ్ల తమ న్యాయమైన కోరికల కోసం హైదరాబాదు వచ్చి నిరసన తెలియజేయడం కోసం



కమిషనరేట్ దగ్గర ధర్నా చేస్తున్నటువంటి వారిని అక్రమంగా అరెస్టు చేయడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పాత ప్రభుత్వ బాటలో నడిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గ తే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నర్సారెడ్డి హెచ్చరించారు

# జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి కృషి జరుగుతోంది.

- సంఘాలకతీతంగా అర్హులైనవారందరికి న్యాయం చేస్తాం.
- సాంకేతిక సమస్యను అధిగమించేందుకు ప్రతినిధిబృందంగా రాష్ట్ర పెద్దలను కలుద్దాం.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 25,జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పాత కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేని వారి ఇబ్బందులేంటో తెలుసని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించండం జరిగిందని గుర్తు చేశారు. సంఘాలకతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్యలుంటే ప్రతినిధిబృందంగా కూనంనేని నేతృత్వంలో ప్రతినిధి రాష్ట్ర పెద్దలకు కలిసి పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, సియాద్రి నాగేశ్వర్ రావు, అజీజ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు కు నాంది.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి వర్కుడు పెళ్లి గ్రామం.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 25. కొప్పుల యాదిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ .ఒకే దేశం - ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగిందని, ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుబిక్షంగా ఉంటున్నారని, రాబోయే రోజుల్లో భువనగిరి ఖిల్లా పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు .

# ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు కు నాంది

**బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు**

సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకత్వం ఆదేశానుసారం ఒకటో పట్టణ అధ్యక్షులు గడిల నరేష్ ఆధ్వర్యంలో ఒకే దేశం - ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు పాల్గొని ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . ఎన్నికల వ్యయాన్ని తగ్గించి అభివృద్ధికి బాటలు వేయొచ్చు అని అన్నారు . అదేవిధంగా బిజెపి నాయకులు ఓకే దేశం ఓకె ఎన్నిక పై బీజేపీ నాయకులు అవగాహన చేసుకుని డివిజన్ల వారీగా పోలింగ్ బూతుల వారీగా ప్రజలకి తెలియచేయాలని కోరారు . అంతేకాక బీజేపీ నాయకులు ప్రతీ ఒక్కరు ఒక సైనికునిలా పని చేయాలని అన్నారు . అధికారపార్టీ చేసిన బూటకపు వాగ్దానలను ఎండగట్టలన్నారు . ప్రతీ ఒక్కరు గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుబిక్షంగా ఉంటున్నారని రాబోగు రోజుల్లో ఖమ్మం ఖిల్లా పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఒకే దేశం ఒకే ఎన్నిక కన్వినర్ మంద సరస్వతి , కో కన్వినర్ తుమ్మ శివ , అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య , జిల్లా నాయకులు శేఖర్ , రాజేష్ గుప్తా , వీరభద్ర ప్రసాద్ , రుద్రగాని ప్రదీప్, వెంకటనారాయణ , సతీష్ , రిగాన్



ప్రతాప్ , సతీష్ గుప్తా , బెనర్జీ , టౌన్ నాయకులు రాము , జగదీష్ , ఖాదర్ , ఫణికుమారి , నాగమణి , వెంకటలక్ష్మి , జనార్దన్ , శ్రీనివాస్ , రామచంద్రం , శ్రీనివాస్ గుప్తా , మనోజ్ , స్వర్ణ , వాణి , శ్రావణి లు పాల్గొన్నారు .

## పాల్వంచ ని నియోజకవర్గంగా ప్రకటించాలి.

- జనాభా ప్రాతిపదికన ఎస్సీ నియోజకవర్గంగా ప్రకటించాలి...
- జిల్లాలో ఎస్సీలకు నియోజకవర్గం కేటాయించాలి...
- జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు... తోటమల్ల రమణమూర్తి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 25,**పాల్వంచ త్వరలో జరగబోయే పునర్విభజనలో పాల్వంచ మండలాన్ని నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించి, జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీటును ఎస్సీలకు కేటాయించాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందరరావు ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి అధ్యక్షతన నిర్వహించిన జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విడదీసిన సమయంలో కొత్తగూడెం, అశ్వరావుపేట, ఇల్లందు, పినపాక, భద్రాచలం నియోజకవర్గాలు జిల్లా పరిధిలోకి వచ్చాయని, కొత్తగూడెం అసెంబ్లీ సీటు జనరల్ కాగా, మిగతా నాలుగు నియోజకవర్గాలు ఎస్టీలకు కేటాయించారని, జిల్లాలో ఎస్సీలకు ఒక్క అసెంబ్లీ సీటు లేకపోవడంతో ఎస్సీల ప్రజాప్రతినిధి లేరని, దీనితో జిల్లాలో దళితులు అధికంగా ఉన్నా అభివృద్ధిలో వెనుకబడి ఉండడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే పునర్విభజనలో కొత్తగూడెం జనరల్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పాల్వంచ మండలాన్ని విడదీసి, పాల్వంచ మండలం, ములకలపల్లి మండలం, బూర్గంపాడు మండలాల ను కలుపుతూ పాల్వంచ అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించి,జనాభా ప్రాతిపదికన అసెంబ్లీ సీట్లు ఎస్సీలకు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దీనివల్ల పాలనా సౌలభ్యం జరగడమే కాక, జిల్లాలో దళితులకు ప్రాతినిధ్యం కల్పించినట్లు అవుతుందని ఆయన తెలిపారు. త్వరలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ నాయకత్వంలో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు ఆధ్వర్యంలో పాల్వంచను నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించి, అసెంబ్లీ సీటును ఎస్సీలకు కేటాయించే వరకు దశల వారి ఆందోళన కార్యక్రమా లు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు గుడివాడ రాము, నాయకులు పెంకి శ్రీనివాస్, కాల్వ రామారావు, పిల్లి మల్లేష్, గుర్రం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు కు నాంది.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 25.** మీడియాతో మాట్లాడుతూ .ఒకే దేశం – ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగిందని, ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుబిక్షంగా ఉంటున్నారని, రాబోయే రోజుల్లో భువనగిరి ఖిల్లా పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు .

## నవోదయ సీటు సాధించిన ఎస్ ఇనిస్ట్యూట్ విద్యార్థి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,** భద్రాచలం పట్టణంలోని గల ఎస్ ఇనిస్ట్యూట్ విద్యార్థి నవోదయలో సీటు సాధించింది. కూనవరం మండలం తాళ్ల గూడెం చెందిన సోడీ స్నేహరాజ్యశ్రీ ఎస్ ఇనిస్ట్యూట్ నందు నవోదయ ఎంట్రన్స్ పరీక్ష కోసం శిక్షణ పొంది తన ప్రతిభ కనబరిచి నవోదయ స్కూల్ నంద సీటు సాధించుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా నవోదయ, సైనిక్ అర్హత పరీక్షలు కోసం శిక్షణ అందిస్తున్న యస్ ఇనిస్ట్యూట్ వరస విజయాలు సాధించుకుంటూ వస్తుంది. వరుసగా 2021 నుంచి 2024 వరకు పదికి పైగా నవోదయ సైనిక్ సీట్లు సాధించి జయ కేతనం ఎగరవేసింది. ఈ సందర్భంగా ఎస్ ఇనిస్ట్యూట్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థుల సామర్థతను బట్టి బేసిక్స్ నుంచి ఇంగ్లీష్,మాథ్స్ జనరల్ నాలెడ్జ్, రీజనింగ్ వంటి సబ్జెక్టులలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ విద్యార్థిని ఎంట్రెన్స్ ఎగ్జామ్ లకు తయారు చేస్తున్నామని, తమ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఎంట్రన్స్ పరీక్షలో సీట్లు సాధించడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో జరగబోయే అన్ని ఎంట్రన్స్ ఎగ్జామ్స్ కోసం, సైనిక్, నవోదయ,ఆర్ఎంఎస్, ఐఐటి కోసం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని అదేవిధంగా గ్రూప్, ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలు కూడా ప్రత్యేక శిక్షణ ఇస్తామని తెలియజేశారు.

# రాముడు నడయాడిన భద్రాద్రి కి కొత్త శోభ.





- దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు.
- టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం.
- భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్.
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం.
- భూసేకరణ కు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం.
- సీఎం రేవంత్ కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 25,**దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య మంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా ....**

ఆదివారం రోజున ఆలయ ఈవో మరియు పండితులు గౌరవ ముఖ్య మంత్రి ని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...**

భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...**

శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. దీనితో రాష్ట్ర ప్రజల కల సాకారం కానుంది.



## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్



**సి కె న్యూస్ ప్రతినిధి:**సత్తుపల్లి పట్టణం– వెంగళరావు కాలనీ మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ గారు. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు మరియు సోదరీమణులు ఉపవాసాలు ఉండి నిరంతరం ఐదుపూట్లు నమాజ్ చేస్తూ ఆ అల్లాను స్మరించుకుంటూ ఉంటారని చెప్పడం జరిగింది...ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మండల కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా,మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు,నాగుల్ మీరా, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయుకులు,ముస్లిం పెద్దలు,ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు..

## మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి

- సబ్సిడీ రుణాలు అందించి, నకిలీ విత్తనాల విక్రయాలను నియంత్రించాలి
- లోక్ సభలో 377 నిబంధన కింద కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖల మంత్రిని కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

**సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.


ఆ వివరాలు ఇలా..

లి దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది.

లి తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు.

లి వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నారు.

లి కేంద్ర ప్రభుత్వం స్పందించి..చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.



## ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు కు నాంది.

బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజు సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 25.** మంద నరసింహ ముదిరాజ్ , మీడియాతో మాట్లాడుతూ . ఒకే దేశం – ఒకే ఎన్నిక భారతదేశంలో ఏకకాలిక సంస్కరణ ఎన్నికల కార్యశాల కార్యక్రమం జరిగిందని, ప్రజాస్వామ్యంలో వన్ నేషన్ – వన్ ఎలక్షన్ విప్లవాత్మక మార్పు అని ఎన్నికల సంస్కరణలలో అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలియజేశారు . గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ ప్రజలు సుబిక్షంగా ఉంటున్నారని, రాబోయే రోజుల్లో భువనగిరి ఖిల్లా పైన కూడా కాషాయం జెండా ఎగిరే దిశగా ప్రతీ ఎన్నికకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు .

## వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా వ్యవసాయ పనిముట్లు



**మాడుగులపల్లి సీకే న్యూస్ మర్చి 25:**వ్యవసాయ యాంత్రికరణ లో భాగంగా మహిళా రైతులకు ఎస్ ఎమ్ ఎ ఎమ్(%హాహీూవీ%) పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మాడుగులపల్లి మండల వ్యవసాయ అధికారి %వీ%. శివరాం కుమార్ పత్రిక ప్రకటనలో తెలిపారు. మాడుగులపల్లి మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు -7 (జనరల్ -6, ఎస్సీ-1) ,పవర్ స్ప్రేయర్లు- 7 (జనరల్-6, ఎస్సీ-1) రోటోవేటర్లు - 5 (జనరల్-4, ఎస్సీ-1)సీడ్ కమ్ ఫర్టిలైజర్ డ్రిల్ - 1 (జనరల్)డిస్క్ హారో/కల్టివేటర్ /ఎం.బి ప్లౌ/చక్రాలు - (జనరల్-4, ఎస్సీ-1)బండ్ ఫార్మర్ - 1(ఎస్సీ)బ్రష్ కట్టర్ - 1 (జనరల్ )మొత్తంగా 27 పనిముట్లు మండలానికి వచ్చాయని ఆసక్తి గల మహిళా రైతులు ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబంధిత పనిముట్లకు మాత్రమే), రెండు పాస్ పోర్టు సైజ్ ఫోటో తో క్లస్టర్ పరిధిలో గల వ్యవసాయ విస్తరణ అధికారులకు అప్లికేషన్ అందజేయాలని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా రైతుల పేరు మీదనే ఉండాలని తెలిపారు.

## ఢిల్లీలో సమావేశానికి హాజరైన కోటా శివశంకర్





**భద్రాద్రి కొత్తగూడెం సీకే న్యూస్ ప్రతినిధి** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అతవాలే) జాతీయ స్థాయి కార్యవర్గ సమావేశం ఢిల్లీలోని అంబేద్కర్ మ్యూజియం హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా పలువురు నేతలు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కోట శివశంకర్ హాజరయ్యారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణ సామాజిక న్యాయం డాక్టర్ అంబేద్కర్ సిద్ధాంతాల అమలుపై విస్తృతంగా చర్చలు జరిగాయి. సందర్భంగా కోట శివ శంకర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిగా ప్రజా సమస్యలపై శాంతియుతంగా పోరాటం చేయడంతో పాటు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఢిల్లీలో కోట శివశంకర్

**ప్రజా సమస్యలపై కేంద్రమంత్రికి విన్నపం**





**భద్రాద్రి కొత్తగూడెం సీకే న్యూస్ ప్రతినిధి** : ప్రజా ఉద్యమ నాయకుడు సంఘ సేవకుడు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన
కోట శివశంకర్ ఢిల్లీకి వెళ్లి మంగళవారం ప్రజా సమస్యలపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. భారతదేశంలో మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పైన పార్లమెంట్లో చర్చించాలని సింగరేణిలో దివ్యాంగులకు బ్యాక్లాగ్ పోస్టులు ఏర్పాటు ప్రత్యేకమైన నోటిఫికేషన్ ఏర్పాటు చేయాలని పార్లమెంటులో కోషన్ అవర్ లో మాట్లాడాలని
కోట శివశంకర్ కేంద్ర పార్లమెంటు వ్యవహారాల మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రి జిజుని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించడం జరిగింది. మైనార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతోపాటు మైనార్టీ ప్రజలపై జరిగే దాడులను అరికట్టాలని కోరుతూ పార్లమెంట్లో ఒక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇచ్చిన సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించి సమస్యలపై పార్లమెంట్లో కచ్చితంగా చర్చిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోట శివశంకర్ పేర్కొన్నారు.

# కొత్త మున్సిపాలిటీగా కల్లూరు

**ఎమ్మెల్యే రాగమయి చొరవతో అసెంబ్లీ లో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

**- ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ**



**తల్లాడ మార్చి 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీ గా మారుస్తూ మంగళవారం అసెంబ్లీలో గౌరవ మంత్రి వర్యులు ఐటీ మినిష్టర్ శ్రీధర్ బాబు ఒక ప్రకటన లో తెలిపారు.
ఈ సందర్భంగా తల్లాడ మండల ప్రజలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి కి కల్లూరును మున్సిపాలిటీగా మార్చేందుకు ప్రత్యేక చొరవ చూపించిన రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి మరియు వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు కి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి కి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ కి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ తరపునుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలి ...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సన్న, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు
- గ్రామాలలోనే తేమ శాతం పరిశీలించి నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చర్యలు
- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పన
- సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి
- ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి
- ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -25:**యాసంగి మార్కెటింగ్ సీజన్ లో ఖమ్మం జిల్లాలో సజావుగా ధాన్యం కొనుగోలు జరిగేలా పటిష్ట కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
మంగళవారం భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ఖమ్మం జిల్లాలో విజయవంతంగా జరిగిందని అభినందించారు. రైతు కోసం పనిచేస్తున్నామనే అంశాన్ని ప్రతి ఒక్కరు జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు.
రైతులు పండించిన వరి పంట విస్తీర్ణం, పంట కోతల సమయం, కొనుగోలు కేంద్రాలకు ఎప్పుడు పంటలు తీసుకుని వస్తారనే అంశం వ్యవసాయ శాఖ ప్రణాళిక బద్ధంగా షెడ్యూల్ చేయాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యం కొనుగోలుకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్ఫాలిన్, గన్ని సంచులు మొదలైన మౌళిక వసతులు ఉండేలా చూడాలని అన్నారు.వేయింగ్ యంత్రాలను, తేమ యంత్రాల పని తీరు చెక్ చేసి సర్టిఫై చేయాలని అన్నారు. త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
వేసవి దృష్ట్యా త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, చల్లని త్రాగు నీరు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకేట్లు పెట్టుకోవాలని అన్నారు. వడదెబ్బ తగిలితే వారికి ప్రాథమిక చికిత్స అందించే ఏర్పాటు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన టెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు.
రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు సర్టిఫై చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలోనే తేమ యంత్రాలు అందుబాటులో పెట్టి, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ముందుగా రైతులకు బస్తాలు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. కొనుగోలు సమయంలో మాత్రమే రైతులకు బస్తాలు ఇవ్వాలని అన్నారు. కొనుగోలు కేంద్రంలో అందుబాటులో ఉన్న బస్తాల వివరాలను ఎప్పటికప్పుడు నోటీసు బోర్డులో అప్ డేట్ చేయాలని అన్నారు.
ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే వివరాలను ట్యాబ్ ఎంట్రీ చేసేలా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు నూతన సిమ్ కార్డులను అందించి డేటా ఎంట్రీ సత్వరం జరిగేలా చూడాలని అన్నారు. రైతులకు 48 గంటల వ్యవధిలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు.
రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాళ్ళు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ఒకేసారి జరుగుతున్న నేపథ్యంలో రవాణా వాహనాలకు ఇబ్బందులు రాకుండా మందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.
ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల నుంచి సన్న రకం ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.
అనంతరం వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి పేరున రబీ వ్యవసాయ మార్కెటింగ్ సీజన్ కు సంబంధించిన కనీస మద్దతు ధరలు తెలిపే కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.
ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీం, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి గంగాధర్, ప్రత్యేక అధికారులు, సెంటర్ ఇన్చార్జి లు ఐ.కె.పి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి.....





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో పెట్టాలి**

**జిల్లా గ్రంధాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -25:**
పాఠకులకు జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో అవసరమైన వసతుల కల్పనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.
గ్రంథాలయంలో ఉన్న ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, టాయిలెట్స్, నూతనంగా నిర్మించిన ప్రహరీగోడ ను పరిశీలించారు. ఆవరణ మొత్తం చదును చేయాలని అన్నారు. మొక్కలను పెంచాలని అధికారులకు సూచించారు.
ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఉన్న పాఠకులతో, పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్దం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలో వివరాలు అందిస్తే పది రోజుల్లో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.
పోటీ పరీక్షలకు సంబంధించి ప్రతి సంవత్సరం అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, ఎప్పటికప్పుడు పాతవి మార్చాలని, పాఠకులు యువకులతో చర్చించి పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యేందుకు ప్రతి విభాగం వారీగా అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ గ్రంథాలయ నిర్వాహకులకు సూచించారు.
గ్రంథాలయంలో ఈ- లైబ్రరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన కంప్యూటర్లు, హెడ్ సెట్ లను అందిస్తామని, ఇంటర్నెట్ కనెక్షన్ ఏర్పాటు చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లైబ్రరీలో పాఠకులందరికీ 15 రోజులలో ఐడి కార్డులు అందించాలని కలెక్టర్ సూచించారు.
జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించుకున్న తర్వాత ఇతరులకు సహాయం చేయాలనే దృక్పథం ఉండాలని కలెక్టర్ తెలిపారు. మరో నలుగురికి సహాయం చేసినప్పుడు వచ్చే సంతృప్తి అధికంగా ఉంటుందని అన్నారు. సమాజంలో మనం కోరుకునే మార్పు సాధనకు మనం కృషి చేయాలని అన్నారు.
జిల్లా కలెక్టర్ లైబ్రరీ పరిశీలన సందర్భంగా లైబ్రరీ కార్యదర్శి వి. అర్జున్, లైబ్రరీయన్ లు కె. రవిబాబు, బి. బాబు రావు, క్లర్క్ విజయ్ భాస్కర్, పాఠకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# గంగదేవిపాడు గ్రామంలో ఘనంగా అభయాంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం..

**మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు నాయకులను సన్మానించిన ప్రముఖ వైద్యులు రవికుమార్..**

**భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు..**



**తల్లాడ మార్చి 25 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలంలోని మల్లవరం పంచాయతీ పరిధిలోని గంగదేవి పాడు గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం పదో వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావుతో పాటు నాయకులు దుగ్గిదేవర వెంకట్ లాల్, ఆపతి వెంకట రామారావులను ఆయన శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, స్థానిక నాయకులు రేగళ్ల సత్యం, శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లైయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సాదాసీదా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళు _న్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డౌట్లన్నీ బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు.ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బిజెపి వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని అఃఖు హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022-23లో దాతలు ఐటీ చట్టంలోని 80ఉఉః అలాగే 80ఉఉఅ కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయటపెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023-24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఉఅని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది.ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయటపెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి. అయినా సరే కొందరు ఎవరికీ దొరుకుతాం అన్న ఉద్దేశంతో రెచ్చిపోతూనే ఉన్నారు. కమిషన్లు తీసుకుని విరాళాలు స్వీకరిస్తున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఎక్కువగా గుజరాత్, తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఉన్నట్లు ఐడెంటిఫై చేశారు. ఇలా తప్పుడు క్లెయిమ్ లు చేసిన వారు ఎవరైనా ఉంటే.. 200 శాతం ఫైన్ నుంచి తప్పించుకునేందుకు మార్చి 31, 2025 లోపు అప్డేట్ చేసిన ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఐటీ శాఖ ఫైన్ సహా శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐటీ సెక్షన్ 80 జీజీసీని దుర్వినియోగం చేయొద్దని ఐటీ శాఖ అలర్ట్ చేస్తోంది. ఇలా నకిలీ విరాళాలు ఇస్తూ పన్ను రిటర్న్ లలో మోసపూరిత క్లెయిమ్స్ చేయొద్దని సూచిస్తున్నారు. ఈ చర్యలు ఫలించి డిసెంబర్ 2024 వరకు, దాదాపు 90 వేల మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు తగ్గింపు క్లెయిమ్‌లను ఉపసంహరించుకున్నారు.చట్టం ప్రకారం, పన్ను నుంచి తప్పించుకోవడానికి రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వగల మొత్తానికి ఎలాంటి పరిమితి లేదు. ఇది కూడా చాలా మందికి కలిసి వస్తోంది. అయితే మీ నియోజకవర్గాల్లో పోటీ పెట్టని గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 5 లక్షలు ఆపై విరాళం ఇచ్చి.. సెక్షన్ 80ఉఉఅ కింద ట్యాక్స్ బెనిఫిట్ క్లెయిమ్ చేసుకుంటే? ఈజీగా ఐటీ శాఖకు దొరికిపోవడం ఖాయమే. సో బీ అలర్ట్. కొన్ని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వల్ల మిగితా వాటికి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

# 'చక్కని గుండె' కోసం అమెరికా హార్ట్ అసోసియేషన్ సూచిస్తున్న ఆహారం

## గుండె జబ్బుల విషయంలో ఆహారం కీలక పాత్ర

## కొన్ని రకాల ఆహారంతో రక్తపోటు, కొలెస్ట్రాల్ ముప్పు

## నాలుగు రకాల డైట్ నమూనాలను వెల్లడించిన యూఎస్ సంస్థ



తీసుకునే ఆహారం, జీవనశైలి గుండెపై ఎంతో ప్రభావం చూపిస్తాయి. నేడు గుండె జబ్బులు పెరిగిపోవడానికి ఆహారం విషయంలో సరైన నియమాలు పాటించకపోవడం ప్రధాన కారణం కాగా, సరైన నిద్ర లేకుండా, శారీరక వ్యాయామం లేని జీవన విధానం కూడా ప్రభావం చూపిస్తోంది. మరి ఈ క్రమంలో గుండెకు హాని చేయని ఆహారం ఏది? అన్న సందేహం ఎక్కువ మందికి వస్తుంటుంది. ఎందుకంటే ఆహారం విషయంలో ఒక్కొక్కరు ఒక్కో రకంగా చెబుతుండడంతో పెద్ద అయోమయం నెలకొంది. అందుకే అమెరికన్ హార్ట్ అసోసియేషన్ గుండె జబ్బుల రిస్క్ ను తగ్గించే పలు రకాల డైట్ వివరాలను విడుదల చేసింది.

**ఆహారం పాత్ర**

గుండె జబ్బుల విషయంలో ఆహారం పాత్ర కచ్చితంగా ఉంటుంది. మనం తీసుకునే ఆహారం రక్తపోటు నియంత్రణపై ప్రభావం చూపిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ఈ రెండూ గుండె జబ్బులకు కారణమయ్యే పెద్ద సమస్యలు. కనుక రక్తపోటు, కొలెస్ట్రాల్ ను పెంచని ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

**డాష్ డైట్**

డాష్ అంటే.. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్. రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు రూపొందించిన ఆహార నమూనా ఇది. ఉప్పు తక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలను తీసుకోవాలి. పాల ఉత్పత్తులు తీసుకోవచ్చు కానీ తక్కువ ఫ్యాట్ ఉండేవి ఎంపిక చేసుకోవాలి. లీన్ ప్రొటీన్ తీసుకోవాలి.

**పెస్కాటేరియన్ డైట్**

ఇది శాకాహారం. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణ ధాన్యాలు, డైరీ ఉత్పత్తులను ఈ ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. మీట్, చికెన్ కు దూరంగా ఉండాలి. కావాలంటే చేపలను తీసుకోవచ్చు.

**మెడిటెర్రానియన్ డైట్**

ఇది మంచి సమతులాహారం. ఆరోగ్యకరమైన ఆహారంగా దీనికి గుర్తింపు కూడా లభించింది. మొక్కల ఆధారిత ఆహారం ఇది. తృణ ధాన్యాలు, కూరగాయలు, పండ్లు, నట్స్, మూలికలు, దినుసులు, పప్పు ధాన్యాలను ఇందులో భాగంగా తీసుకోవాలి. యుగర్ట్, చీజ్, చికెన్, గుడ్లను పరిమితంగా తీసుకోవచ్చు.

**లాక్టో ఓవో వెజిటేరియన్ డైట్**

మొక్కల ఆధారిత ఆహారానికితోడు డైరీ ఉత్పత్తులు, గుడ్లను ఇందులో తీసుకోవచ్చు. గుడ్లు మినహా చికెన్, చేపలు, మీట్ ను కూడా తీసుకోకూడదు.

# డయాబెటిస్ ఉన్న వారు పుచ్చకాయ తినొచ్చా..?

## పుచ్చకాయలో గ్లైసిమిక్ ఇండెక్స్ కొంచెం ఎక్కువే

## అయినా 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్

## విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువ, కేలరీలు తక్కువ

## మోస్తరుగా తీసుకుంటే ఆరోగ్య ప్రయోజనాలు






వేసవిలో ఎక్కువ మంది ఇష్టంగా తినే పండ్లలో పుచ్చకాయ కూడా (వాటర్ మెలాన్) ఒకటి. రుచితో పాటు అధిక శాతం నీరు ఉండే పుచ్చకాయ పోషకాల నిలయం. పుచ్చకాయలో సహజ చక్కెర పరిమాణం అధికంగా ఉంటుంది. దీంతో దీన్ని డయాబెటిస్ సమస్యతో బాధపడుతున్న వారు తినొచ్చా? అన్న సందేహం వస్తుంటుంది. దీనికి నిపుణులు పరిమితంగా తినొచ్చని సూచిస్తున్నారు. వాటర్ మెలాన్ లో కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్ ఏ, సీ, ఫైబర్ ఉండడం అనుకూలం. లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్ కూడా లభిస్తుంది. ఇది కేన్సర్, గుండె జబ్బుల నుంచి రక్షణనిచ్చే యాంటీ ఆక్సిడెంట్. పుచ్చకాయలో 92 శాతం నీరే ఉంటుంది. మిగిలినది ఫైబర్. కనుక పండ్లలో ఇదొక మంచి ఎంపిక అవుతుంది. అధిక నీటి పరిమాణం వల్ల వేసవిలో శరీరంలో తగినంత నీటి పరిమాణం ఉండేందుకు ఈ పండు అనుకూలిస్తుంది. ఇందులో ఫొలేట్, పొటాషియం, ఫైటో కెమికల్స్, మినరల్స్ కూడా ఉంటాయి.

వాటర్ మెలాన్ గ్లైసిమిక్ ఇండెక్స్ 72. ప్రతీ పదార్థానికీ గ్లైసిమిక్ ఇండెక్స్ ఉంటుంది. అంటే తిన్న తర్వాత ఎంత వేగంగా గ్లూకోజ్ గా మారిపోతుందన్నది ఈ ఇండెక్స్ చెబుతుంది. జీఐ 72 అంటే మోస్తరు నుంచి అధికం అని అర్థం. మధుమేహులు జీఐ తక్కువగా ఉన్నవి తీసుకుంటే మంచిది. మరి పుచ్చకాయలో జీఐ కొంచెం ఎక్కువగా ఉన్నందున తీసుకోవచ్చా? అన్న సందేహం తప్పకుండా వస్తుంది. కాకపోతే పుచ్చకాయలో 92 శాతం నీరు, మిగిలినది ఫైబర్ అవ్వడం వల్ల, తిన్న వెంటనే అది గ్లూకోజ్ గా మారిపోదు. ఫైబర్ ఉండడం వల్ల నిదానంగానే రక్తంలోకి విడుదల అవుతుంది. అందుకని పరిమితంగా తీసుకోవడం మధుమేహులకూ మంచిదే.

# మన్మథుడు భామకు ఏమైంది..?



సాక్షి మాలిక్ యొక్క తాజా లుక్ కనిష్టంగా ఉన్నప్పటికీ విస్మరించడం అసాధ్యం



కింగ్ నాగార్జునతో 23 ఏళ్ల క్రితం మన్మథుడు సినిమాలో నటించిన భమ అన్షు. ఆ సినిమా సూపర్ హిట్ తర్వాత ప్రభాస్ తో ఒక సినిమా చేయగా అది పెద్దగా వర్క్ అవుట్ కాకపోవడంతో ఎలా వచ్చిందో అలా వెళ్లింది. ఐతే మళ్లీ రెండు దశాబ్దాల తర్వాత ఇంకా చెప్పాలంటే 23 ఏళ్ల తర్వాత మళ్లీ తెర మీద కనిపించింది. ఈమధ్యనే రిలీజైన సందీప్ కిషన్ మజాకా సినిమాలో అన్షు నటించింది. నక్కిన త్రినాథ రావు డైరెక్షన్ లో తెరకెక్కిన మజాకా సినిమాలో సందీప్ కిషన్, రీతు వర్మ జంటగా నటించారు. ఐతే ఆ సినిమాలో రావు రమేష్ ప్రేయసిగా అన్షు నటించింది. సినిమా ఆశించిన స్థాయిలో ఫలితాన్ని అందుకోలేదు కానీ అన్షు ఇన్నేళ్ల తర్వాత నటించడం సర్ ప్రైజింగ్ గా అనిపించింది. ఇదిలాఉంటే లేటెస్ట్ గా అన్షు తన సోషల్ మీడియాలో షాకింగ్ న్యూస్ చెప్పింది. నెల రోజుల క్రితం తనకు గాయమైందని తలకు కుట్లు కూడా పడ్డాయని చెప్పుకొచ్చింది. ఫిబ్రవరి 26 సందీప్ కిషన్ మజాకా సినిమా రిలీజైంది. ఆ సినిమా రిలీజ్ తర్వాత ఈ గాయమై ఉండొచ్చు. మజాకా ప్రమోషన్స్ కోసం మొన్నటిదాకా ఇండియాలోనే ఉన్న అన్షు ప్రమాదం ఎక్కడ జరిగిందో తెలియదు కానీ సోషల్ మీడియాలో ఆమె చెప్పిన విషయం విని తెలుగు ఆడియన్స్ షాక్ అయ్యారు.గాయపడిన ఆమెను తన ఫ్యామిలీ అండ్ ఫ్రెండ్స్ వల్ల కోలుకున్నానని చెప్పింది. మజాకా సక్సెస్ అయ్యుంటే పరిస్థితి ఎలా ఉండేదో కానీ మన్మథుడు తర్వాత సినిమాలు వదిలి యూఎస్ వెళ్లిన అన్షు మళ్లీ మజాకా తర్వాత తన వల్ల కాదనుకుందో ఏమో కానీ ఆమె యూఎస్ కి వెళ్లింది. చేశారని చెప్పింది అన్షు. ఐతే మన్మథుడు లో అన్షు ఎలా ఉందో ఈమధ్య రిలీజైన మజాకాలో కూడా అంతే అందంగా కనిపించింది. అందాల భామ నుదుట కుట్లు పడటం ఏంటంటూ ఆమె త్వరగా కోలుకోవాలని తెలుగు ఆడియన్స్ కోరుతున్నారు. ఐతే అన్షు గాయానికి కారణం ఏంటి ఆమె ఎలా ఆ విధంగా గాయాల పాలయ్యారు అన్న విషయాన్ని వెల్లడించలేదు. ఐతే తెలుగులో ఆమె చేసిన చాలా తక్కువ సినిమాలే అయినా తెలుగు ఆడియన్స్ మాత్రం ఆమెను ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటున్నారు. ఐతే మజాకాతో రీ ఎంట్రీ ఇచ్చిన అన్షు ఆ సినిమా ఫలితం ఇంప్రెస్ చేయకపోయినా మళ్లీ మళ్లీ ఆమె సినిమాల్లో నటించాలని కోరుతున్నారు.



కృతి శెట్టి రెడ్ డ్రెస్‌లో సొగసైనదిగా కనిపిస్తోంది



# బన్నీకి సన్ పిక్చర్స్ వాటా కూడా ఇస్తుందా?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. భారీ బడ్జెట్ తో ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. బడ్జెట్ ఎంత అన్నది ఇంకా క్లారిటీ రాలేదు గానీ వందల కోట్ల ప్రాజెక్ట్ అని తెలుస్తోంది. అయితే ఈసినిమాలో భాగస్వామ్యం కావాలని అల్లు అరవింద్ కొన్ని ప్రయత్నాలు చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. గీతా ఆర్ట్స్ ని సినిమాలో భాగం చేయాలని, సమ ర్భణగా వేయాలని ప్లాన్ చేసినట్లు వార్తలొచ్చాయి. కానీ అందుకు సన్ పిక్చర్స్ అంగీకరించలేదని తెలిసింది. ఇలా భాగస్వామ్యం కుదరకపోవడంతో బన్నీ ఆ సినిమా చేయడం లేదని కూడా మీడియాలో ప్రచారం జరిగింది. ప్రాజెక్ట్ రద్దవుతుందని...అందుకు కారణం ఒప్పందం కుదరకపోవడంతోనేనని కోలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. అటుపై కొన్ని రోజులకు బన్నీకి భారీ పారితోషికం ఆఫర్ చేసి అన్ని సమస్యలను పరిష్కరించుకున్నట్లు వెలుగులోకి వచ్చింది. తాజాగా ఈ సినిమాకి బన్నీ 170 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే సినిమాలో 15 శాతం వాటా వచ్చేలా సన్ పిక్చర్స్ తో ఒప్పందం చేసుకున్నట్లు వినిపిస్తుంది. మరి ఇందులో నిజమెంతో తెలియాలి. బన్నీ కి పాన్ ఇండియాలో మంచి మార్కెట్ ఉంది. బన్నీ బ్రాండ్ తోనే సినిమా మార్కెట్ అయిపోతుంది. పుష్ప ఫ్రాంచైజీ 2000 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అందులో రెండవ భాగమే 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. నార్త్ మార్కెట్ లో వందల కోట్లు రాబట్టింది. మొదటి భాగం కూడా నార్త్ రీజియన్ లోనే భారీ వసూళ్లను రాబట్టింది. ఈసారి తమిళ్ డైరెక్టర్-ప్రొడక్షన్ హౌస్ కావడంతో తమిళ్ మార్కెట్ పై కూడా గట్టిగానే గురి పెట్టే అవకాశం ఉంది. ఈనెలాఖరుకల్లా ప్రాజెక్ట్ గురించి అధికారికంగా విషయాలు తెలిసే అవకాశం ఉంది.